NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం 2-11-2024

పెద్దదోర్నాల్లో నరకాసురుని దిష్టిబొమ్మ దగ్ధం.

పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాల లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము,వాసవి యూత్ ఆధ్వర్యంలో నరకాసురుని దిష్టిబొమ్మను,టపాసులు, చిచ్చుబుడ్లు, టపాకాయలతో తయారుచేసి, దీపావళి పండుగ సందర్భంగా గురువారము దోర్నాల పట్టణంలోని పురవీధులలో నరకాసురుని దిష్టిబొమ్మను కాలమేళాలతో, డప్పులతో,టపాసులు కాల్చుకుంటూ అంగరంగ వైభవంగా గ్రామోత్సవము నిర్వహించారు. అనంతరము వాసవి యూత్ ఆధ్వర్యంలో టపాసులు, చిచ్చుబుడ్లు, టపాకాయలతో తయారుచేసిన నరకాసురుని దిష్టిబొమ్మ కు వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆలయ పూజారి బి.రాంప్రసాద్ శర్మ వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరము నరకాసురుని దిష్టిబొమ్మను, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానమునకు ముందు రోడ్డుపైన దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి యూత్ అధ్యక్షులు, కార్యదర్శులు,సభ్యులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

టపాసులు పేలుస్తూ ఆవులను పరిగెత్తిస్తున్న (బెదిరిస్తున్న) వింత

పెద్ద దోర్నాల నవంబర్ 1

పెద్దదోర్నాల మండలం వై. చెర్లోపల్లి గ్రామంలో. దీపావళి పండుగ సందర్భంగా శుక్రవారం ఆవులన్నిటిని ఒకచోట ఏకము చేసి ఆవులన్నిటికీ ప్రత్యేక పూజలు చేసి, టపాసులు పేలుస్తూ ఆవులను, వై చేర్లపల్లి గ్రామంలో పరిగెత్తించి ఓ వింత ఆచారాన్ని ఆనవాయితీగా నిర్వహించిన గ్రామస్తులు. ఆవులను బెదిరించటం, ఆవులన్నీ లైనుగా వెళ్ళటం మరల లైనుగా గ్రామంలోకి రావటం ఈ వింతను చూసిన ప్రజలు ఆశ్చర్యపోయారు. ప్రతి సంవత్సరము దీపావళి పండుగ రోజు ఆవులను బెదిరించటం, వై చెర్లోపల్లి గ్రామంలో ఆనవైతిగా జరుగుతుంది.

మార్పు మొదలైంది పింఛన్ల కోసం పడి గాపులు

ఆనాడు ఇంటివద్దకే పెన్షన్ల పంపిణీ.

ఈనాడు పెన్షన్ కోసం సచివాలయం దగ్గర పడిగాపులు కాస్తున్న వికలాంగులు వృద్ధులు

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (01 నవంబరు)

ఎమ్మిగనూరు మండలం కె.తిమ్మాపురం గ్రామములో వికలాంగులు,వృద్ధులు పెన్షన్ల కొరకు గ్రామ/వార్డు సచివాలయం దగ్గర ఉదయం నుండి పడిగాపులు పెన్షన్లు అందక లబోదిబో మంటున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటి దగ్గరికి ఉదయాన్నే వెళ్లి పెన్షన్ల పంపిణీ చేసేవారు. కూటమి ప్రభుత్వంలో పనులు వదులుకొని సచివాలయం దగ్గర పడిగాపులు కాయాలి అంటున్న పెన్షన్ దారులు వికలాంగులు,వృద్ధులు పాలిచ్చే గేదెను వదులుకొని.ఎగిరి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు మాట్లాడుకుంటున్నారు.

పెద్ద దోర్నాల్లో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 1.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలంలోని, నటరాజ్ సెంటర్, శ్రీశైలం రహదారి డివైడర్ పైన వెలసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి, ఆర్యవైశ్యులు,మరియు, తంగిరాల రామి రెడ్డి, మొగిలి. గుప్తా, మొగిలి. సాయి గుప్తా, మొగిలి. లక్ష్మీనారాయణ,చంద్రశేఖర్, సుబ్బా రావు, సుబ్బయ్యలు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని అమర జీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సం దర్భంగా మొగిలి గుప్తా, తగిరాల రామిరెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలను అర్పించిన, అమర జీవి మహా పురుషుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మొగిలి గుప్తా,తంగిరాల రామిరెడ్డి, మొగిలి సాయి గుప్తా, మొగిలి లక్ష్మీ నారాయణ, చంద్రశేఖర్, సుబ్బారావు, సుబ్బయ్య, విద్యార్థిని విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ప్రతిరోజు చేతులను శుభ్రం చేసుకోవాలి: ఎం.ఈ.ఓ. బి.మస్తాన్ నాయక్

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 1.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాలోని, మండల విద్యా వనరుల కేంద్రం నందు డెటాల్ ఇండియా హ్యాండ్ వాస్ వారి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలకు డెటాల్ సోప్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు వారి చేతులను శుభ్రపరుచుకోవాలని అన్నారు, మండల విద్యాశాఖ అధికారి"2" ఎం. కొండలరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి చేతులు శుభ్రంగా ఉంచుకోవడానికి డెటాల్ వారు పాఠశాలను ఎంపిక చేసుకొని, పాఠశాలలో డే టాల్ కిట్టు అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలోమండల విద్యాశాఖ అధికారులు బి. మస్తాన్ నాయక్, ఎం కొండలరావు, డెటాల్ ఏరియా కోఆర్డినేటర్ టి. లక్ష్మి, పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు, సి.ఆర్.ఎం.టి. కే. సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపు మాకొద్దు అంటూ అయిన ముక్కుల మహిళలు ధర్నా

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 1.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, బ్రాందీ షాపు మాకొద్దు అంటూ అయిన ముక్కుల గ్రామ మహిళలు భారీ ఎత్తున పాల్గొని కర్నూలు గుంటూరు జాతీయ రహదారి పైన శుక్రవారం ధర్నా నిర్వహించారు. దీంతో కర్నూలు గుంటూరు వెళ్లే లారీలు బస్సులు కార్లు మోటార్ బైకులు కర్నూలు గుంటూరు జాతీయ రోడ్డు పైన ఎక్కడికి అక్కడే ఆగిపోయాయి. మహిళలు బ్రాందీ షాపు మాకొద్దు అంటూ నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఆయన ముక్కుల గ్రామంలో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మాణ పనులువేగంగా జరుగుతున్నాయి. ఈ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి వెళ్లే రహదారి ప్రక్కన ఎన్నడూ లేని, నూతనముగా బ్రాందీ షాపును ఏర్పాటు చేసేందుకు జెసిబి తో కంప ను తొలగించి , మట్టి తోలి సదువు చేశారు. ఈ విషయాన్ని అయిన ముక్కుల గ్రామ మహిళలు పురుషులందరూ ఆ స్థలం వద్దకు వెళ్లి,మా ఏరియాలో బ్రాండ్ షాప్ వద్దంటూ కర్నూలు గుంటూరు జాతీయ

రహదారి పైన ధర్నా,భారీ ఎత్తున చేశారు.మహిళలు మాట్లాడుతూ మా ఏరియాలో బ్రాందీ షాపు ఏర్పాటు చేస్తే, మహిళలము,మేము ఒంటరిగా, దోర్నాల వెళ్లి, నిత్యవసర వస్తువులు కొనుగోలు చేసుకుని, ఇంటికి రావాలంటే భయభ్రాంతులకు, గురికావాల్సి వస్తుంది. త్రాగిన మైకంలో కొందరు ఉంటారు. అందువలన మా ఏరియాలో బ్రాందీ షాపు వద్దంటూ . ధర్నా నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న వెంటనే పెద్ద

దోర్నాల ఎస్సై వి మహేష్ ధర్నా చేస్తున్న్ మహిళలతో మాట్లాడి మీరు మాకు అర్జీ ఇవ్వలేదు అన్నారు, శాంతియుతముగా మహిళలతో మాట్లాడి ధర్నాను ఆపేశారు. ట్రాఫిక్ అంతరాయం కలవకుండా, కర్నూలు గుంటూరు వెళ్ళే వాహనాలకు ను యధావిధిగా పంపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పురుషుల తదితరులు పాల్గొన్నారు.

లక్ష పుష్పార్చన పూజలో కుటుంబ సమేతంగా టీడీపీ ఇంచార్జ్

మంత్రాలయం నీలగిరి వార్త(01 నవంబరు)

మంత్రాలయం పట్టణం కార్తీక మాసం మొదటి రోజున ప్రముఖ పుణ్య క్షేత్రం ఉరుకుంద గ్రామములో వెలసిన నరసింహ స్వామి దేవాలయ ఈఓ విజయరాజు మరియు వేద పండితుల ఆహ్వానం మేరకు మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి సతీమణి యశోదమ్మ సోదరులు రఘునాథ్ రెడ్డి సతీమణి చంద్రిక రామకృష్ణ రెడ్డి సతీమణి భారతి తనయులు రాకేష్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి మరియు కౌతాళం మండల అధ్యక్షులు చూడి ఉలిగయ్యవారి తనయులు సతీష్ నాయుడు సురేష్ నాయుడు పాల్గొన్నారు.దేవాలయం ఈఓ విజయ రాజు ఆలయ వేద పండితులు దేవాలయ ఆచారాలతో వాయిద్య మేళాలు మరియు మంత్రాలతో ఘన

స్వాగతం పలికారు. రాష్ట్రంలో రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో,ఆరోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని సర్వేజనా సుఖినోభవంతు అంటూ లక్ష పుష్పార్చనా పూజ నిర్వహించారు.అనంతరం ఆలయ అభివృద్ధి,నిర్మాణాలను పరిశీలించారు ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు హాల్వి సిద్దప్ప, రామలింగ నరసన్న,ఈరన్న,పట్టాభి లక్కి గోవిందు, పోతులయ్య ఉసెని అయ్యప్ప,మహాదేవ నాయుడు,నరసప్ప ఉశేనీ, మల్లయ్య,గంగాధర్ రచ్చమర్రి శివ వీరేష్ నాగరాజు రాఘప్ప మరియు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కుడుముల హనుమయ్య అరెస్ట్

పెద్ద దోర్నాల నీలగిరి వార్త

పెద్ద దోర్నాల మండల పరిధిలోని చింతల గిరిజన గ్రామంలో అత్తమామలపై 28 వ తేదీ రాత్రి కత్తి తో దాడి చేసిన వ్యక్తి కుడుముల. హనుమయ్య సన్ ఆఫ్ అంకన్న పారిపోయి మరిపాలెం అటవీ ప్రాంతంలోతలదాచు కున్నాడు .ఈ నేపథ్యంలోసమాచారం అందుకున్న పెద్ద దోర్నాల ఎస్సై.వి మహేష్ తన సిబ్బందితోదాడి చేసి చట్టు తాండ వద్ద గురువారం ఉదయం అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు గురువారం విలేకరులకుఎస్ ఐ.వి.మహేష్ తెలిపారు.

ఉన్నతమైన సమాజ నిర్మాతలు గురువులు

నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి

పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ధారూర్ మండల కేంద్రం స్టార్ ఫంక్షన్ హాల్ లో ఎల్. ఎఫ్. ఎల్ ప్రధానోపాధ్యాయులు ఎంపిపిఎస్ నాగసముందర్ మోహన్ రెడ్డి సార్ పదవి విరమణ అభినందన సభ కార్యక్రమానికి ప్రముఖులతో కలిసి హాజరై మోహన్ రెడ్డి ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ "వడ్ల నందు", సోసైటీ వైస్ చైర్మన్ రాజు నాయక్, ధారూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, శరణరెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి పాల్గొన్నారు.

లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం

ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతి నిది

గోపాలపురం నియోజకవర్గం ద్వారక తిరుమల మండలం ఐ ఎస్ జగన్నాధపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆలయాన్ని సందర్శించి, దర్శించుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో వేద పండితులతో ప్రత్యేక పూజా, హోమయజ్ఞం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు,ట్రైకార్ చైర్మన్ బోరగం

శ్రీనివాసులు ,ఆంధ్రప్రదేశ్ టూరిజం మినిస్టర్ శ్రీ కందుల దుర్గేష్ , గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు , ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు , తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ,జిల్లా జనసేన ప్రెసిడెంట్ కోటికలపూడి గోవిందరావు , నారా శేషు ,జిల్లా ప్రధాన కార్యదర్శి కారాటం సాయి ,జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

మణప్పురం కేసు ఛేదించి నిందితుడి అరెస్ట్ చేసిన పోలీస్ సిబ్బంది

జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ఇటీవల వికారాబాద్ పట్టణంలో మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్‌లో భారీ దొంగతనం జరిగి సంచలనం సృష్టించిన కేసులోని నిందితుడిని కర్ణాటక రాష్ట్రం లోని ఔరద్ తాలూకా లోని నారాయణపూర్ గ్రామం లో అరెస్ట్ చేయడం జరుగుతుంది. ఇట్టి కేసు యొక్క వివరలలోకి వెళితే 19.10.2024 రోజున వికారాబాద్ పోలీస్ స్టేషన్ కు మణప్పురం రీజినల్ మేనేజర్ రవీంద్ర కుమార్ నుండి వికారాబాద్ పట్టణం లోని మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ నందు ఆడిటర్ తన టీం సభ్యులతో కలసి 16.10.2024 రోజున అడిట్ చేయగా ఒక బంగారం ప్యాకెట్ తక్కువ వస్తుంది అని నాకు ఫోన్ చేసి తెలపగా నేను 17.10.2024 రోజున వికారాబాద్ బ్రాంచ్ కి రాగ వికారాబాద్ బ్రాంచ్ లో మేనేజర్ విశాల్ లేకపోవడం తో అతనికి ఫోన్ చేయగా విశాల్ ఫోన్ లేపకపోవడంతో అనుమానం వచ్చి స్ట్రాంగ్ రూమ్ తెరచి ఆడిటర్ ఇతర సభ్యులతో కలసి అడిట్ నిర్వహించగా మొత్తం 63 బంగారం నగల ప్యాకెట్ లు కనిపించడం లేదు. వీటి మొత్తం బరువు సుమారు 2944.226 గ్రాములు, సుమారు వాటి విలువ 2,10,80,290 రూపాయలు ఉంటుంది. వికారాబాద్ బ్రాంచ్ మేనేజర్ విశాల్ తన కంపెనీకి నమ్మకద్రోహం చేసి, మోసపూరితంగా బంగారు నగల దొంగతనం చేసినాడు. అతనికి వికారాబాద్ మణప్పురం ఉద్యోగులు అయిన జూనియర్ అసిస్టెంట్ లు శివప్రసాద్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి ఆడిటర్ రాజకుమార్ లు సహకరించారు అని ఫిర్యాదు రాగ వికారాబాద్ ఎస్పీ ఆదేశాల మేరకు వెంటనే వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కేసులో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వికారాబాద్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి మరియు సిసిఎస్ ఇన్స్పెక్టర్ బలవంతయ్య ఆధ్వర్యంలలో ప్రత్యేక బృందలను ఏర్పాటు చేసి ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించి నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు ఉదయం ఏ 1 నిందితుడు విశాల్ ను తన స్వగ్రామం నారాయణపూర్ గ్రామం లో అరెస్టు చేసి వికారాబాద్ డిఎస్పి గారి ముందు హాజరుపర్చడం జరిగింది.

నేరం చేసిన విధానం :

నేరస్థుని వివరాల లోకి వెళితే నేరస్థుడు విశాల్ జులై 2023 నుండి వికారాబాద్ మణప్పురం బ్రాంచ్ నందు మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. మణప్పురం గోల్డ్ లోన్ కంపనీ నిబందనల ప్రకారం ఈ కంపనిలో గోల్డ్ లోన్ తీసుకోవాలంటే ఆధార్ కార్డ్, పాన్ కార్డ్,మొబైల్ నెంబర్ బంగారం తీసుకొని బ్రాంచ్ కి వెళ్ళాలి ఆన్లైన్ కస్టమర్ వివరాలు నమోదు చేసి కస్టమర్ ఐడి అయిన తర్వాత బంగారం యొక్క నాణ్యతా ను పరిశీలించి ఒక గ్రామ్ ప్లేడ్జ్ విలువ 5,000 రూపాయలు వరకు లోన్ ఇవ్వడం జరుగుతుంది. ఒక సారి ఒక కస్టమర్ ఐడి నమోదు అయిన తర్వాత ఆ కస్టమర్ మళ్ళీ గోల్డ్ లోన్ తీసుకోవాలంటే బంగారం తప్ప ఎలాంటి డాక్యుమెంట్స్ అవసరం లేదు. ఎన్ని సార్లు అయిన బంగారాన్ని పెట్టుకోవచ్చు. మరియు తమ బిజినెస్ కొరకు ప్రతి రోజు ఒక లోన్ తప్పకుండా చేయాలని కంపెనీ నిబంధనల ప్రకారము దానిని తన అవసరాల కోశము బ్రాంచ్ హెడ్ అయోనా మనప్పరం మేనేజర్ విశాల్ వియోగించుకొని మేనేజ్మెంట్ యొక్క డబ్బును నకిలీ లోన్లు ద్వారా నగదు రూపములో తీసుకొని ఖజేయాలని పన్నాగం పన్ని తన క్రింది స్థాయి సిబ్బందిని తను నిజాయితీ పరుడిగా నమ్మించి మొత్తం 20 మంది కస్టమర్ల పైన 63 నకిలీ ఇన్ వెంటరీ ఐడిలు నమోదు చేసి మొత్తం 1 కోటి 24 లక్షల రూపాయలు బ్రాంచ్ నుండి ఖజేయడం జరిగింది. పై అధికారులు ఆడిట్ కు వచ్చే సమయం లో నిందితుడు ఏ ఏ ఐడికలలో ఆడిట్

జరుగుతుందో అట్టి ఐడింల సమాచారం ముందుగానే తెల్సుకోని అ ఐడీ లలో సరిపడా బంగారాన్ని చెకింగ్ సమయములో పెట్టేవాడు.ఈ విధంగా బంగారాన్ని తాను చేసిన నకిలీ ఐడి లు గుర్తు పట్టకుండా తయారు చేసి చూపించే వాడు. ఈ విధంగా డబ్బులు తీసుకొని కోట్లు సంపాదించాలని దురాశతో బెట్టింగ్ పెట్టడం జరిగింది. ఇందులో కొంత డబ్బు తన సొంతనికి కూడా వాడుకోవడం జరిగింది. కస్టమర్ల కుదువ పెట్టిన బంగారం ప్యాకెట్ల నుండి 5 ప్యాకెట్లు దొంగతనం చేసి పారిపోగా నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు నిందితున్ని వికారాబాద్ పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్ట్ చేసి 5 బంగారం ప్యాకెట్లు లోని 83గ్రాముల బంగారం, 10 లక్షల రూపాయల డబ్బులను రికవరీ చేయడం జరిగింది.ఇట్టి కేసులో పని చేసిన వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బలవంతయ్య, వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్,ధరూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘురాములు మరియు ఇతర అధికారులు, సిబ్బందిని అభినందించడం జరుగుతుంది.

ప్రత్యేక పూజలు నిర్వహించిన జర్నలిస్ట్ సంజీవ్ కుమార్

జహీరాబాద్ నీలగిరి వార్త నవంబర్ 01:
జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ జన్మదిన పురస్కరించుకొని ఆందోల్ నియోజకవర్గం లో రాయికోడ్ కేంద్రంలో ప్రసిద్ధి చెందిన భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వాముల వారికి శుక్రవారం జర్నలిస్ట్ సంజీవ్ కుమార్ వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేసి మాజీ ఎంపీ బీబీ పాటిల్ కు చల్లగా నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని సంజీవ్ ఆ దేవుడిని కోరారు.

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ పీఫ్, ఈ ఎస్ ఐ వెంటనే జామచేయాలి

- పి ఎఫ్ విత్ డ్రాల్ సమస్యను పరిష్కరించాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ ముందు ధర్నా ప్రారంభం

జహీరాబాద్ నీలగిరి వార్త 01:
జహీరాబాద్ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులను వెంటనే జమచేయాలని, పీఎఫ్ విత్ డ్రా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మున్సిపల్ ముందు సిఐటియు ఆధ్వర్యం లో ధర్నా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ గత అనేక సందర్భాల్లో పి.ఎఫ్ విత్ డ్రా సమస్యపై ఆందోళన నిర్వహించిన పరిష్కరించకుండా, డబ్బుల్ని జమ చేయకుండా నిలక్షంగా వ్యవహరించడం సరింది కాదని, తక్షణమే పెండింగ్లో ఉన్న పీఎఫ్ ఈఎస్ఐ డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఈ ఆందోళన కొనసాగుతుందని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి సమస్యను పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ (సిఐటీయూ) నాయకులు యశోద, మోహన్, చంటి, కాంతమ్మ, నాగమ్మ, తదితరులున్నారు.

హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో వార్డ్ నెంబర్ -01 హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 01:

శుక్రవారం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే ప్రక్రియలో భాగంగా హవేలీ ఘన్పూర్ మండలం వార్డ్ నెంబర్ -01 లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే హౌస్ లిస్టింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ముందుగా క్షేత్రస్థాయిలో గృహ యజమానులతో మాట్లాడుతూ మీ ఇంట్లో ఎంతమంది ఉంటున్నారు ఒకే ఇంట్లో ఉంటూ వేరువేరుగా వంట చేసుకుంటున్నారా వీటన్నిటిని స్వయంగా అడిగి తెలుసు కున్నారు.ఒకే ఇంట్లో ఉంటూ వేరు వేరుగా వంట చేసుకునే వారికి సపరేట్ గానే సర్వే నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా 11 వేల 11 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని 76 ఎన్యుమ రేటర్లు 76 బ్లాక్లుగా ఏర్పాటు చేసుకుని 08 మంది సూపర్వైజర్లను నియమించు కున్నట్లు చెప్పారు.హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని హౌస్ లిస్ట్ నమోదు చేసిన వెంటనే ఇంటికి స్టిక్కర్ అతికించాలని, సూచించారు. గ్రామాలలో సర్వే నిర్వహించినప్పుడు ముందుగా ప్రజలకు తెలియ జేసేలా అవగాహన కల్పించాలన్నారు.హౌస్ లిస్టింగ్ సమర్థ నిర్వహణకు తగు సూచన చేశారు.కుటుంబ సర్వే నిర్వాహణకు వచ్చే అధికారులకు కావలసిన పూర్తి సమాచారాన్ని ఆధార్ కార్డు, రేషన్ కార్డ్,భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం,తో సమగ్ర నివేదికలు అందించి సహకరించాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూ ర్ తహాసిల్దార్ సింధు రేణుక, ఎంపీడీవో రామేశ్వర్ గౌడ్,ఎన్యుమరేటర్లు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై మెరుపు దాడులు

- 16 సెల్ ఫోన్లు 64210 సీజ్
- పట్టణ ఎస్ఐ కాశీనాథ్ వెల్లడి

జహీరాబాద్ నీలగిరి వార్త 01 :
జహీరాబాద్ పట్టణములో శుక్రవారం నమ్మదగిన సమాచారం మేరకు జహీరాబాద్ పట్టణంలోని మేస్త్రి కాలనీలోనీ ఓ ఇంట్లో లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ కాశీనాథ్ తమ సిబ్బందితో రైడ్ చేయగా అక్కడ 17 మంది పేకాటా ఆడుతున్నారు. వారి దగ్గర 16 మొబైల్స్, 64,210 వేల నగదు ను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని పట్టణ ఎస్ఐ ఖాశినాథ్ తెలిపారు. అదేవిధంగా పట్టణ పరిధిలో ఎక్కడైనా పేకాట, మట్కా అలాంటి జూదాలు నిర్వహించిన, ఆడిన వారిపై పట్టణ పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. సమాచారమిచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ

జహీరాబాద్ నీలగిరి వార్త 01:
ఝరాసంగం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా చేపడుతున్న సోయాబీన్ కొనుగోలు కేంద్రానికి జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సోయాబీన్ కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పక్కాగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కొనుగోలు ఇన్చార్జికి సూచించారు. తేమ 12 శాతం కంటే తక్కువ ఉండేలా మరియు రాళ్లు, మట్టి, చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, మురిగిపోయిన ధాన్యం వీటన్నిటికి ప్రామాణికంగా ఉండేలా చూసుకోవాలని రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. అదే విధంగా మండల కేంద్రంలోని వివిధ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.ఎరువులు, పురుగు మందులకు సంబంధించిన రిజిస్టర్లు ఏప్పటికప్పుడు పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని డీలర్లను సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, టెక్నికల్ ఏవో వినోద్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా మెదక్ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు
- ఎంసిహెచ్ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం

నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 01:

మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకోని శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేశారు.అనంతరం మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం రామాలయం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వెల్కంబోర్డు దగ్గరలోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించా రు.అనంతరం మెదక్ మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణితో పాటు అన్నదాన కార్యక్రమాని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జీవన్ రావ్, బొజ్జ పవన్,కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర లింగం,అవారి శేఖర్, సమి,నిఖిల్,గోదల సాయి, మెంగని విజయలక్ష్మి,జ్యోతి కృష్ణ,హరిత,బట్టి సులోచన, స్వరూప,సుభాష్ చంద్ర బోస్, మన్సూర్ అలీ,ఉమర్,వేణు, మాయ శ్రీను,నరేష్,బాని,గాడి రమేష్,మంగ రమేష్, లింగోజి,ప్రవీణ్,భూపతి రాజు, సత్యం, గూడూరి అరవింద్ గౌడ్,గూడూరి శంకర్ గౌడ్, ప్రభాకర్, భూపతి, మహిపాల్,బోయిని కిషన్, దేవుల,లక్కరు శ్రీనివాస్, నాగరాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రధాన కార్యాలయంలో కిట్ ఆర్టికల్ పంపిణీ

- క్షేత్ర స్థాయిలో పని చేసే పోలీసుల సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత
- జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి

నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 01:
మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.జిల్లా సిబ్బందికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాల యంలో కిట్ ఆర్టికల్ పంపిణి చేయడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.మాట్లాడుతూ పోలీసులు చలి వానా ఎండా కాలాల్లో విధులు నిర్వహించే పరిస్థితులు ఉంటాయన్నారు. పోలీసులకు ఏ ఆటంకాలు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా తమ పై ఉంటుందని ,అందుకు శీతాకాలంను దృష్టిలో ఉంచుకొని'వులెన్ జాకెట్' వులెన్ బ్లాంకెట్స్ ముస్కీటో నెట్,టి షర్ట్స్ లను సిబ్బందికి పంపిణీ చేశామని జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.క్షేత్ర స్థాయిలో పని చేసే పోలీసు సిబ్బంది సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యత నిస్తామని,ప్రతి ఉద్యోగి వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సం దర్భంగా ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్.మహేందర్,సాయుధ ధల డిఎస్పీ.రంగ నాయక్,ఆర్.ఐ శైలేందర్,ఎఆర్ ఎస్.నరేష్, స్టోర్ ఇంచార్జ్ తుడుం రాములుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై హౌస్ లిస్టింగ్ ప్రక్రియ

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలన

నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 01:

మెదక్ మున్సిపాలిటీ పరిధిలో నవాబ్ పేట నందు సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వే ప్రక్రియలో భాగంగా గృహాల జాబితా నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ఈనెల 6 నుండి 18 వరకు నిర్వహ ణలో భాగంగా గృహాల జాబితా నమోదు ప్రక్రియను పరిశీలించడం జరుగుతుంద ని,మెదక్ మున్సిపాలిటీ పరిధిలో 18 వేల 563 గృహాలు ఉన్నాయని, ఎన్యుమరేటర్లు 126,మంది,11 మంది సూపర్వైర్లను నియమించామని,126 బ్లాకులుగా ఏర్పాటు చేసుకుని సర్వే ఎటువంటి లోటుపాట్లు జరగకుండా సమర్థవంతంగా నిర్వహించడానికి తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. సామాజిక, ఆర్థిక విద్య,ఉపాధి రాజకీయ కుల సర్వే పై మున్సిపాలిటీ నుంచి పట్టణంలో విస్తృత ప్రచారం గావించాలని తద్వారా గృహాల్లో నివసించే ప్రజలు సర్వే నిర్వహించడానికి వచ్చే అధికారులకు సమగ్ర సమాచారం అందివ్వడానికి సిద్ధంగా ఉంటారని సర్వే వేగవంతం అవ్వడానికి కూడా దోహదపడుతుందన్నారు. ఈనెల 6 నుండి చేపట్టే సర్వే ప్రక్రియకు ప్రతి ఇంటి యజమాని ఫోన్ నెంబర్ కుటుంబ సభ్యుల యొక్క ఆధార్ కార్డు,రేషన్ కార్డు, భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండి సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటిని కచ్చితంగా ఈ సర్వే ప్రక్రియలో భాగ స్వామ్యం చేయాలని,హౌస్ లిస్ట్ ప్రక్రియ చేపట్టినప్పుడు ప్రజలకు ఈ సర్వేపై పూర్తి అవగాహన చేసుకుంటూ కొనసాగింపు చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,తహాసిల్దార్ లక్ష్మణ్ బాబు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ముక్తార్ మృతి కుటుంబానికి తీరని లోటు

- టి జి ఐ డి సి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్

జహీరాబాద్ నీలగిరి వార్త 01:
ఝరాసంగం మండలం మేదపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముక్తార్ ఇటీవల మృతి చెందిన విషయం తెలియగానే శుక్రవారం టి జి ఐ డి సి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ మ్యాదపల్లి గ్రామానికి వెళ్లి కీర్తిశేషులు ముక్తార్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ముక్తార్ మృతి తీరని లోటని కుటుంబ సభ్యులు వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. తీన్మార్ మల్లన్న టీం నర్సింలు తల్లి మృతి చెందిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ పరామర్శించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ముల్తానీ, శ్రీకాంత్, అభిలాష్ రెడ్డి, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ టిజీఐడిసి చైర్మన్ తన్వీర్

జహీరాబాద్ నీలగిరి వార్త 01:
జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం మేదపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అభిలాష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వారి నివాసంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో మాజీ టి జి ఐ డి సి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ పాల్గొని శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ సర్పంచ్ ముల్తానీ పటేల్, డాక్టర్ జోహాన్,ఇక్బాల్, నర్సింలు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా ఇవ్వాలి

- సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్

నీలగిరి వార్త, హుజూర్ నగర్
ప్రక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్నట్లుగా మన తెలంగాణ రాష్ట్రం ఇసుకను ఉచితంగా నిర్మాణాలకు ఇవ్వాలని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో అధ్యక్షుడు శీలం వేణు ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా యల్క సోమయ్య గౌడ్ మాట్లాడుతూ పేద,మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరలో ఇసుక అందడం లేదని,ప్రభుత్వం తీసుకొచ్చిన విధివిధానాలు సక్రమంగా అమలు కావడం లేదని అన్నారు.ఇసుక రేట్లకు రెక్కలు రావడంతో ఎక్కడికక్కడ నిర్మాణాలు ఆగిపోయి భవన నిర్మాణ కార్మికులకు పనులు దొరకడం లేదని,తద్వారా భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలో ఆందోళన ఏర్పడుతుందని,సొంత ఇండ్లు లేక కిరాయిలు చెల్లించలేక పస్తులు ఉంటున్న కుటుంబాలు లేకపోలేదన్నారు. తక్షణమే ఏపీ ఇసుక విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని,భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉపతల వెంకన్న,మండల ప్రధాన కార్యదర్శి షేక్ ముస్తఫా,పట్టణ కోశాధికారి కంచుపాటి రాంబాబు,ఉపతల రామకృష్ణ, కూరాకుల వీరనాగేశ్వరరావు,ఉపతల నరేష్,నకిరేకంటి అంజయ్య,కలకొండ వీరస్వామి,షేక్ జాన్ సైదా, కడియం మల్లేశ్వరరావు,వెంకటనర్సు,రాములు, ఉపేందర్ గౌడ్, వెంకటేశ్వర్లు, శ్రీను, ప్రభాకర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ

దేవరకొండ నీలగిరి వార్త

కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఈనెల నవంబర్16న దేవరకొండ పట్టణంలోని చేనేత సహకార సంఘం భవనంలో ప్రతిష్టిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శుక్రవారం పోస్టర్ను పద్మశాలి సంఘం పిఎస్టి లతో మునిసిపల్ కమిషనర్ యాన్నం సుదర్శన్ తో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి రఘురాములు, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు గాజుల రాజేష్ గాజుల మురళి భక్త మార్కండేయ స్వామి దేవాలయం అధ్యక్షులు జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి మసన మణిదీప్, కోశాధికారి చేరుపల్లి యల్లయ్య, ఏలే యాదయ్య, పులిజాల ఆదిత్య ముసిని అంజన్, అంకం చంద్రమౌళి, పున్న బిక్షమయ్య, రావిరాల వీరయ్య ,గంజి శ్రీనివాస్, పున్న గోవర్ధన్, వనం శీను పోస్టల్, మసన యాదగిరి, వైభవ్ శ్రీను, జూలూరు జ్యోతి బస్, చిలివేరు నాగరాజు, చేరుపెల్లి బాలరాజు, పగిడిమర్రి సాయి, పున్నవెంకటేష్ నేత, వనం సుజాత ,చెరుపల్లి జయలక్ష్మి, వనం జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

లకుమారపు మల్లయ్యను సన్మానించిన శ్రీ సాయిబాబా జ్ఞాన సరస్వతి దేవాలయ కమిటీ

దేవరకొండ నీలగిరి వార్త

బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణానికి చెందిన లకుమారపు మల్లయ్యకు జాతీయ ఉత్తమ సేవా రత్న అవార్డు అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి సాయిబాబా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన కలిగిన మల్లయ్య మరిన్ని పదవులను అధిరోహించాలని సాయిబాబాను వేడుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అల్వాల్ రెడ్డి ,జయపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, లకుమారపు యాదయ్య,మేనేజర్ రాము తదితరులు పాల్గొన్నారు.

కుల సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సమగ్ర ప్రారంభం

సర్వే చేపట్టిన మున్సిపల్ అధికారులు

దేవరకొండ నీలగిరి వార్త

సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సమగ్ర ఇంటింటి సర్వే శుక్రవారం దేవరకొండ పట్టణంలోని 20 వార్డులలో ప్రారంభించినట్లు మున్సిపల్ కమిషనర్ యన్నం సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి ఎంత మున్సిపల్ సిబ్బంది సర్వే సంపూర్ణంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో వివరాలు సేకరించి జిల్లాకు పంపించాలని తెలిపారు. ప్రతి వార్డులో ఐదుగురిని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు చైర్మన్‌గా టీవీ5 అధినేత

బీఆర్ నాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన భాస్కర్ రావు

నీలగిరి వార్త/ నవంబర్ 1 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

ప్రఖ్యాత ఎలక్రానిక్ మీడియా సంస్థ టీవీ5 అధినేత బీఆర్ నాయుడు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ శుభసందర్భంగా ఆయన నివాసానికి మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు చేరుకున్నారు. బీఆర్ నాయుడుకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ నాయుడు భవిష్యత్ లోనూ మరెన్నో ఉన్నత పదవులను అలంకరించాలని, ఆయన చేపట్టిన టీటీడీ బోర్డు చైర్మన్ పదవికి అన్ని విధాలా న్యాయం చేస్తారని భాస్కర్ రావు ఆకాంక్షించారు. తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా సేవలందించే సత్తా, అంకితభావం బీఆర్ నాయుడు కు ఉన్నదని భాస్కర్ రావు తెలిపారు.

శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

కార్తీక మాసం దుర్గామాత కుంకుమార్చన

భారీ ఎత్తున హాజరైన భక్తులు

కార్తీక మాసం నేటి నుండి ప్రారంభం

భక్తులు గోత్రనామాలకు ఆలయంలో సంప్రదించాలి

దేవరకొండ నీలగిరి వార్త

శ్రీ భక్త మార్కండేశ్వర దేవస్థానంలోని కోరిన కోరికలు తీర్చే శ్రీ దుర్గా మాత అమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ పెరగడం వలన భక్తులకు అసౌకర్యం కలగకుండా నూతనంగా శ్రీ దుర్గా మాత కుంకుమార్చన యంత్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు భక్త మార్కండేయ స్వామి దేవాలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 11 గంటల 15 నిమిషాలకు అమ్మవారి యొక్క సహస్ర కుంకుమార్చన పూజను దేవస్థానం మండపంలో నిర్వాహకులు మహిళలు పున్న శైలజ , వనం పుష్ప లత, వనం సుజాత, తిరందాస్ శివపార్వతి, ప్రారంభించారు. అనంతరం మండపంలో పూజా కార్యక్రమాలు మహిళలు ఘనంగా అమ్మవారి యంత్రంలకు సహస్ర కుంకుమార్చన, లలితా సహస్రనామాలు, మరియు శివ చాలీసా లు వేదమంత్రాలతో నిర్వహించి అమ్మవారికి పూలు పండ్లు కొబ్బరికాయలు నైవేద్యములు నివేదనలు చేసి మంగళ హారతులతో పూజలు నిర్వహించి వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి గీత, వనం వసంత, స్వప్న, వనం సింధు, వనం మానస, గంజి రాజేశ్వరి పురోహితులు రాగిరి రవి సూపర్వైజర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. దేవస్థానం పూజలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు, మరియు కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించుటకు దేవస్థానం కమిటీ వారు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేయుచున్నాము. తేదీ 02-12- 2024 ఉదయం 5:00 గంటలకు శ్రీ మహాగణపతి పూజ, 5:30 ని!!లకు సుప్రభాతం, 6:00 గంటల నుండి మూల విరాట్ స్వామి వార్లకు అభిషేకములు, మహా మంగళహారతి, స్వామివార్లకు నివేదన పూజలు గోత్రనామాలతో జరుపబడును. బంధుమిత్రులు, కుల బాంధవులు, భక్త మహాశయులందరూ.... దేవస్థానంలో జరిగే కార్తీకమాస ప్రత్యేక నిత్య పూజలలో.... "తమరి కుటుంబ సభ్యుల గోత్ర నామాలతో పూజలు నిర్వహించుటకు భక్తులు వారి గోత్రనామాలు, పూర్తి వివరాలు తెలియపరచి అధిక సంఖ్యలో గోత్రనామాలు నమోదు చేయించుకుని" శ్రీ భక్త మార్కండేయ, శ్రీ భవానీ మృత్యుంజయేశ్వర, శ్రీ దుర్గామాత మూల విరాట్ స్వామివార్ల ప్రత్యేక గోత్రనామాల పూజలలో పాల్గొనగలరు మరియు "ప్రతిరోజు సాయంకాలం 5:30 ని!!ల నుండి 6:00 గంటల సమయంలో దేవస్థానంలో ప్రత్యేకంగా ఆకాశదీపం (దివ్య జ్యోతి) వెలిగించబడును. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్ల దివ్య మంగళ ఆశీస్సులు పొందగలరని ఆలయ అధ్యక్షులు పేర్కొన్నారు.

తెలంగాణ చేనేత ఐక్యవేదిక కార్యవర్గంలోకి దేవరకొండ మహిళలు

దేవరకొండ పద్మశాలి మహిళా నాయకురాలు

తెలంగాణ చేనేత ఐక్యవేదిక బలోపేతానికి

కృషి చేస్తాం

తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యవర్గానికి

కృతజ్ఞతలు

అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ భక్త

మార్కండేయ స్వామి దేవాలయ కమిటీ

పద్మశాలి సంఘం

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ చేనేత ఐక్యవేదిక బలోపేతం కోసం కృషి చేస్తానని దేవరకొండ పట్టణానికి చెందిన తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర నాయకురాలు పున్న శైలజ పేర్కొన్నారు.తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గంలోకి దేవరకొండ పట్టణానికి చెందిన పున్న శైలజ ఉపాధ్యక్షురాలుగా వనం సుజాత కార్యదర్శిగా వనం పుష్పలత సిరందాసు శివ పార్వతి కార్యదర్శులుగా ఎన్నిక కాబడినట్లు తెలంగాణ చేనేత ఐక్యవేదిక పత్రికా ప్రకటనలో పేర్కొంది.ఈ సందర్భంగా తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పున్న శైలజ మాట్లాడుతూ గతంలోనే చేనేత ఐక్యవేదిక కార్యవర్గంలో పనిచేసిన అనుభవం ఉందని ఐక్యవేదిక అభివృద్ధి కోసం తాను ఎంతో కృషి చేశానని తెలిపారు. భవిష్యత్తులో సైతం తెలంగాణ చేనేత ఐక్యవేదిక మహిళా విభాగం సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. సందర్భంగా శుక్రవారం శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం కార్యవర్గం ఘనంగా సన్మానించింది.

ఉపాధి కోల్పోతున్న కార్పెంటర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

తీర్మానం చేసిన సంఘం నేతలు

నీలగిరి వార్త, హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నూతనంగా ఏర్పడిన కార్పెంటర్ యూనియన్ మొట్టమొదటి సమావేశం శుక్రవారం గౌరవాధ్యక్షుడు చేపూరి నరసింహాచారి,రాగి శ్రీనివాసాచారి అధ్యక్షతన సమావేశం జరిగినది.ఈ సమావేశంలో కొన్ని తీర్మాలను, కార్పెంటర్ల యొక్క సమస్యలు ప్రస్తావించారు.కార్పెంటర్లకు జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని,ఇతర ప్రాంతాల నుండి వచ్చిన కార్పెంటర్లు వలన స్థానిక కార్పెంటర్లకు పని లేక ఇబ్బంది పడుతున్నారని తీర్మానాలు చేసుకున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి నూతనంగా ఏర్పడిన కార్పెంటర్లు సభ్యత్వం తీసుకోవాలని,అదేవిధంగా ప్రభుత్వం పేద కార్పెంటర్లను ఆదుకోవాలని,ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన కార్పెంటర్లకు ఇవ్వాలని,అర్హులైన పేద కార్పెంటర్లకు,50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్పెంటర్ వృత్తిదారునికి పెన్షన్ సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం శ్రీ విఘ్నేశ్వర వుడ్ డిజైనింగ్ వర్క్స్ పి. యశ్వంత్ ద్వారా టేపులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షుడు గోధురి బ్రహ్మచారి,కార్యనిర్వాక అధ్యక్షుడు పెద్ద సూర్యనారాయణాచారి,ప్రధాన కార్యదర్శి దేశ ఉపేంద్రాచారి,కోశాధికారి రాగి రాజశేఖర్,దేవాలయ చైర్మన్ తాళ్లూరి హనుమాచారి,బంగారు బ్రహ్మచారి,శ్రీపాది రంగయ్య చారి,నాగాచారి,ఆనపు శ్రీనివాసచారి, మంగాచారి, రుద్రోజు శ్రీనివాసచారి,లింగగిరి దుర్గా,కేశవరపు బ్రహ్మచారి, చికాకుల అనిల్,హరీష్ చారి, శ్రావణి చారి, బ్రహ్మచారి,నరసింహాచారి, వెంకటాచారి, శ్రీనివాసాచారి, చెల్లాల లక్ష్మణాచారి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రీయ ఏక్తా దివాస్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగిందని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉద్యోగులచే ప్రతిజ్ఞ నిర్వహించామని ఆయన తెలిపారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

3న బీసీ గర్జనను విజయవంతం చేయాలి: బీసీ జేఏసీ

నీలగిరి వార్త /నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

మిర్యాలగూడలో జరుగనున్న బీసీ గర్జనను విజయవంతం చేయాలని బీసీ జెఏసి కోరింది. శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట కు మిర్యాలగూడ జ్యోతిబా పూలే బీసీ భవన్ లో జెఏసి నాయకులు తమ్మడ బోయిన అర్జున్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అన్న భీమోజు నాగార్జున చారి కోల సైదులు ముదిరాజ్ దాసరాజు జయరాజు తిరుమలగిరి అశోక్ మారం శ్రీనివాస్ బంటు సైదులు బిజెపి బీసీ నాయకులతో సన్నాహక సమావేశం వివిధ బీసీ కుల సంఘాల నేతలతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి శాసన మండలిసభ్యులుతీన్మార్‌మల్లన్న, ఆర్.కృష్ణయ్య, నేతి విద్యాసాగర్, రిటైర్డ్ ఐఏఎస్ చిరం జీవులు మేకపోతుల నరేందర్ గౌడ్ తదితరులు ముఖ్య నాయకులు హాజరై బీసీ లందరూ వెనకకు నెట్టబడడం ఎలా జరిగింది? నెట్టిన వాళ్ళని వెనకకు తోసేయడానికి రంగం సిద్ధం అవుతుందని చెప్పడానికి విచ్చేయుచున్నారు బీసీల బతుకులు మార్చడానికి విచ్చేయుచున్నారు తప్పనిసరిగా హాజరు కావలసిందిగా బీసీ బంధువులందరికీ కోరుతూ సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో జంగిరాల నాగరాజు నల్లగంతుల నాగభూషణం మరియు రజక కుల బంధువులందరూ గాదుగోని మహేష్ గౌడ్ మరియు గౌడ కుల సంఘ సభ్యులు అందరూ పున్న రాములు మరియు పద్మశాలి కుల సంఘ సభ్యులందరూ, క్రాంతి శ్రీనివాస్ యాదవ్ చేగొండి మురళి యాదవ్ మరియు యాదవ సంఘ సభ్యులు అందరూ ఈశ్వర చారి మరియు చారి సంఘ సభ్యులందరూ ఆధారపు మురళి నక్క శేఖర్ కొంకా రేవంత్ కుమార్ బంటు దుర్గయ్య ముదిరాజు సంఘ సభ్యులు వడ్డెర కుల సంఘ సభ్యులు అందరూ శాతానికుల సంఘ సభ్యులు అందరూ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ పట్టణ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

తెలియజేసిన నంగనూరి రాజేందర్ గుప్తా

నీలగిరి వార్త కరీంనగర్:

కరీంనగర్ పట్టణంలో ప్రముఖ సేవా తత్పరులు రెండు దశాబ్దాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్న కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్య క్షులు నంగానూరి రాజేందర్ గుప్తా దీపావళి శుభాకాం క్షలు తెలియజేయడం జరిగింది.

మహిళ అదృశ్యం

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

ఎల్లారెడ్డి మండలం రుద్రారం గ్రామానికి చెందిన నాగమోళ్ల బాబు కు నలుగురు కూతుళ్లు సంతానం తన పెద్ద కూతురు అయినా సరిత 24. గత నెల రోజుల క్రితం నుండి తన భర్తతో గొడవల కారణంగా తల్లిగారింటి వద్దనే ఉంటుంది అయితే ఈనెల 29వ తారీఖున ఇంట్లో ఎవరికి చెప్పకుండా సరిత ఇంట్లోంచి వెళ్లిపోయినదని దీంతో సరిత తండ్రి అయిన బాబు ఆమె కోసం వెతకగా ఇలాంటి ఆచూకీ లభించకపోవడంతో బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపినారు.

కిరాక్ బాయ్స్ క్రికెట్ టీమ్ వికారాబాద్ లోగో ఆవిష్కరణ

వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్

నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతి నిధి

క్రికెట్ ఆడటం వల్ల మానసికంగా శారీరకంగా చాలా ప్రయోజనాలు ఉంటాయని, ఆరోగ్యం కుడా పదిలంగా ఉంటుందని వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ అన్నారు. ఈరోజు వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్లో కిర్రాక్ బాయ్స్ లోగో ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ... గతంలో నేను కూడా జిల్లా స్థాయి క్రికెట్ ఆడడం జరిగిందని గుర్తు చేశారు. కిరాక్ బాయ్స్ వికారాబాద్ వారికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి, కిరాక్ బాయ్స్ పాల్గొన్నారు.

సామాజిక ఆర్థిక, రాజకీయ కుల, కుటుంబ సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలి

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి సూర్యాపేట పట్టణంలో నిర్వహించుచున్న సామాజిక ఆర్థిక,విద్య ,ఉపాధి,రాజకీయ కుల సమగ్ర కుటుంబ సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్లకు,అధికారులు పూర్తి సమాచారాన్ని అందించి ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమీషనర్ బోళ్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రోజున పట్టణంలోని ఎస్.వి.డిగ్రీ కళాశాల ఆడిటోరియం లో జరిగిన ఎన్యుమరేటర్ల శిక్షణ, మెటీరియల్ పంపిణి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ప్రభుత్వము నిర్వహించే ఈ సర్వేలో మొత్తం 56ప్రశ్నలు, 75ఉపప్రశ్నలు ఉంటాయని వాటినిఎన్యుమరేటర్లు మొదటగా వారికీ కేటాయించిన బ్లాక్ లలో, ఇండ్ల గణన చేయుట జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎండీ.రుక్నొద్దీన్ ,యం.ఇ.ఓ.శ్రీనివాస్ గౌడ్ , ఎంపీఎస్ ఓ సందీప్, మున్సిపల్ ఇ.ఇ యం. కిరణ్, డీలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు, మాస్టర్ ట్రేనీస్ శ్రీధర్ రెడ్డి, నర్సింహ రావు, ఉపేందర్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, యమ్. డి. గౌసుద్దీన్, ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్, ఇండ్ల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

ఎస్.పి. సిహెచ్. సింధు శర్మ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు జిల్లా ఎస్.పి. శ్రీమతి సిహెచ్. సింధు శర్మ ఐ.పి.ఎస్ ఉంటుందని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని (నవంబర్ 1వ తేది నుండి 07 వ తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్.పి. సిహెచ్.సింధు శర్మ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అను మతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.

దీపావళి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేమువాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దీపావళీ వేడుకల్లో తన కార్యాలయ సిబ్బందితో కలసి టపాసులు కాల్చారు. వేములవాడ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సన్నిహితులు ప్రజాప్రతినిధులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సిక్తా పట్నాయక్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా కొడంగల్ మండలం పర్సాపూర్, హస్లాబాద్ గ్రామాలలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ , తహసిల్దార్ విజయ్ లతో కలిసి క్షేత్ర స్థాయిలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పర్యవేక్షి సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆమే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అందించే ప్రక్రియ కాబట్టి ప్రొఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను పొందుపరచాలని ఆమే సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆమే తెలిపారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి వివరాలను సేకరించాలని ఆమె తెలిపారు.

అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లు దుద్యాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించారు. సర్వేలో చేపట్టాల్సిన వివిధ అంశాలను ఎన్యుమరేటర్లకు సూచించారు.

దీపావళి సదర్ సమ్మేళనంలో భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

నార్సింగి మున్సిపాలిటీ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఎదురుగా నిర్వహించిన సదర్ సమ్మేళనానికి గౌరవ నార్సింగి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ గోర్ల వెంకటేష్ యాదవ్ ఆహ్వానం మేరకు ఘనంగా నిర్వహించిన సదర్ సమ్మేళన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ అట్టహాసంగా జరిగిన యాదవ సదర్ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందని ఇది సదర్ సమ్మేళనం యాదవ సమ్మేళనానికి ప్రతీక అని అన్నారు. ఈ సదర్ సమ్మేళనంలో అధిక సంఖ్యలో యాదవులు పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా దీపావళి సదర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతిఏటా ఎంతో ఘనంగా వెంకటేష్ యాదవ్ సదర్ మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, వేలాదిగా యాదవ్ బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అభిమానులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వాళ్లందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేశారు. సదర్ పండుగ ఐక్యమత్యం అని అన్నారు. అందరు కూడా ఐక్యమత్యంతో ఉండి మన గ్రామ అభివృద్ధి మన రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రయాణించాలని యాదవుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, సినీ నిర్మాత చిన్న శ్రీశైలం యాదవ్ జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, శంషాబాద్ మున్సిపాలిటీ కౌన్సిలర్ బండి శ్రీకాంత్ యాదవ్, గండిపేట్ ప్రశాంతి యాదవ్, సంగారెడ్డి జిల్లా విద్యావంతుల ఐక్యవేదిక ఉపాధ్యక్షులు గోకుల్ శివకుమార్ యాదవ్, గొర్ల హరీష్ యాదవ్, కుమ్మేరా శివకుమార్ యాదవ్, మిద్దెల తేజ యాదవ్, మిద్దెల దీక్షిత్ యాదవ్, గొర్ల వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని సదర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

టెలికాం అడ్వైజరీ బోర్డు కమిటీ మెంబర్ నియమితులైన పోరెడ్డి బుచ్చిరెడ్డి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

నేడు జూబ్లీహిల్స్‌లో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న పోరెడ్డి బుచ్చిరెడ్డి . ఈ కార్యక్రమంలో బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి , కాంటెస్ట్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ , బీజేపి జిల్లా అధికార ప్రతినిధి మారం వెంకట్ , శాంతి భూషణ్ రెడ్డి , చందానగర్ డివిజన్ బీజేపి అధ్యక్షులు గొల్లపల్లి రాంరెడ్డి ,బీజేపి మజ్దూర్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆళ్ళ వరప్రసాద్ , బీజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ దూబే , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేందర్ , బీజేపి నాయకులు రామరాజు ఇతరులు పాల్గొన్నారు.

టి టి డి నూతన చైర్మన్‌ను సన్మానించిన పి ఏ సి చైర్మన్ గాంధీ

శేరిలింగంపల్లి నీలిగిరి వార్త

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలక మండలి నూతన చైర్మన్‌గా టివి 5 అధినేత బీఆర్ నాయుడు నియమితులైన శుభసందర్భంగా వారి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుతో మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి, పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలియచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

ప్రముఖ పర్యాటక కేంద్రంగా మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి చేస్తాం

- ఎసి క్రూజ్ బోట్, కంటైనర్ రెస్టారెంట్‌ల ఏర్పాటు, పార్క్ నిర్మాణంతో మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి

- మినీ ట్యాంక్ బండ్ వద్ద బోటింగ్ ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో మినీ ట్యాంక్ బండ్ ను మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద బోటింగ్ ను ఆయన పరిశీలించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి మినీ ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం, సిద్దిపేట మాదిరిగా మినీ ట్యాంక్ బండ్ ను అభివృద్ధి చేసి సూర్యాపేట ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని అన్నారు. కోటి రూపాయల వ్యయంతో ఆధునిక క్రూజ్ ఎసి బోట్ ను తీసుకుని వస్తామని అన్నారు. బర్త్ డే పార్టీలకు, కుటుంబం తో సరదాగా గడపడానికి ఎసి క్రూజ్ బోట్ అనుకూలంగా వుంటుందని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద ప్రముఖ కంపెనీల సహకారంతో అద్భుతమైన పార్క్ నిర్మాణం చేస్తామని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి కోసం పర్యాటక శాఖ నుండి 10 కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కంటైనర్ రెస్టారెంట్ లు ఏర్పాటు చేస్తామని, సూర్యాపేట ప్రజలకు పండుగలు, సెలవులలో కుటుంబంతో కలిసి సంతోషంగా గడిపే విధంగా మినీ ట్యాంక్ బండ్ ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద సిసిటివి కెమెరాలు, ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు షఫి వుల్లా, వెలుగు వెంకన్న, నామా అరుణ, ఎడ్ల గంగాభవాని, నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, బంటు చొక్కయ్య, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ఫరూక్, రమేష్ నాయుడు, ధర్మా నాయక్, వల్దాస్ దేవేందర్,యాట ఉపేందర్ , పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ 105వ అవతరణ దినోత్సవం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో ఘనంగా ఏఐటీయూసీ 105 వ పుట్టినరోజు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.బాలరాజ్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. జెండావిష్కరణకు ముఖ్యఅతిథిగా మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.దశరథ్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం 1920 అక్టోబర్ 31 ముంబైలో%ూ×ుఖజ% అవతరించిందని స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని కార్మికులకు కనీస వేతనాలు ఉండాలని పిఎఫ్ ఈఎస్ఐ పని భద్రత కల్పించాలని నాడు అనేక ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఏఐటీయూసీ అని వారన్నారు. కార్మికులకు కనీస వేతనాలు లేక భారతదేశంలో అనేక అభ్యర్థులు గురవుతుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన చరిత్ర ఏఐటీయూసీ కార్మిక సంఘం దని వారన్నారు. ఉద్యమాల ద్వారా 44 చట్టాలను సాధించుకుంటే నేటి ప్రభుత్వం నాలుగు కోడ్ లుగా విభజించి అంబానీ ఆధానీ లకు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం తయారు చేసిందని ఆన్నారు. అదేవిధంగా ప్రజలకు అవసరం పడే రైల్వే రంగం బ్యాంకింగ్ రంగం విద్యారంగం ఎల్ఐసి రంగం విమానరంగం రవాణా రంగం వైద్యరంగం సింగరేణి రంగం అన్ని రంగాలను ప్రైవేటీకరణ చేసి ప్రైవేటు వ్యక్తులకు ఉన్నత కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం జరిగిందని వారన్నారు. అదేవిధంగా రోజురోజుకు నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పేద ప్రజలు మధ్యతరగతి ప్రజలు బతకలేని పరిస్థితి ఉన్నారన్నారు. అట్లాగే అసంఘటితరంగా కాంట్రాక్టర్ రంగ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని కనీస వేతనం సుప్రీంకోర్టు జీవో ప్రకారం 26 వేలు ఇవ్వాలని వారన్నారు, లేకుంటే భవిష్యత్తులో కార్మికుల సంఘాలతో ఉద్యమాలను నిర్మిస్తామని 105 సంవత్సరాలుగా ఏఐటీయూసీ కార్మికుల పక్షాన పోరాడుతుందని అన్నారు. కామారెడ్డి సివిల్ సప్లై హవాలి సంఘం ఆధ్వర్యంలో 105 వ. పుట్టినరోజు గోదాం వద్ద ఘనంగా సివిల్ సప్లై హమాలీ నాయకులు స్వీట్లు పంచుకోవడం జరిగింది. భవిష్యత్తులో మరిన్ని పోరాటాలతో ఏఐటీయూసీని ముందుకు తీసుకుపోయి సివిల్ సప్లై కి సంబంధించిన పెరిగిన ధరలకు అనుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లను పెంచుకుంటామని జిల్లాలో సొంత గోదాములు ప్రభుత్వ నిర్మించాలని గోదాములలో పనిచేస్తున్న స్లీపర్స్కు కనీస వేతనం ఇవ్వాలని పిఎఫ్ ఎస్ఎస్సి సౌకర్యం కల్పించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.బాలరాజ్, మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్.దశరథ్ మరియు హాస్పిటల్ కార్మికులు ఎండి రఫిక్, ఎం. లక్ష్మి, జమున, సునీత, మమత, అనిత, వాసవి, రజిత, లక్ష్మి, షైనాబి ఫాతిమా, పద్మ, అఖిల, వీరేందర్, సందీప్, గంగాధర్, నరసమ్మ, రాములు, హాస్పిటల్ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అట్లాగే సివిల్ సప్లై అమాలి నాయకులు బాజీ శ్రీనివాస్, సంపత్ బీమ్ కృష్ణ మల్లయ్య పాల్గొన్నారు.

బైకులో పెట్రోల్‌కు బదులు డీజిల్ పోస్తున్న వైనం

పట్టించుకోని అధికారులు.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్డు ధర్మ కాంట ప్రక్కనగల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో కస్టమర్లకు పెట్రోల్ బదులు డీజిల్ పోసి బైకులను సర్వనాశనం చేస్తున్నారు. తూనికలు కొలతల అధికారులు తనిఖీలు లేకపోవడం ద్వారానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. కస్టమర్లకు పెట్రోల్ బదులు డీజిల్ పోసి మళ్లీ తీసేస్తామని చెప్పి , గంటల తరబడి పెట్రోల్ బంకులోనే ఉంచుతున్నారు. పెట్రోల్ బంక్ మేనేజర్ పర్వతం రమణ ను అడుగితే కావాలని చేస్తారని బదులు చెప్తున్నారు. దీనిపైన వెంటనే అధికారులు స్పందించి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్లో పెట్రోల్ బదులు బైకులలో డీజిల్ పోస్తున్న పోసి బైక్లను సర్వనాశనం చేస్తున్న బంకును సీజ్ చేయాలని కస్టమర్లు కోరుతున్నారు. అర్జెంటుగా పెట్రోల్ అవసరముందని కస్టమర్లు బంక్ కు వెళ్తే కస్టమర్లకు పెట్రోల్ కు బదులు డీజిల్ పోసి మళ్లీ తీసివేస్తామని చెప్పి గంటల తరబడి ఇబ్బంది పెడుతున్నటువంటి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును వెంటనే అధికారులు స్పందించి కస్టమర్లకు న్యాయం చేయాలని కోరుతున్నారు. తెలిసినవారు కస్టమర్ ఉంటే పర్వాలేదు కానీ తెలియని వారు కస్టమర్ ఉంటే ఎవరికి చెప్పుకుంటారు. అవగాహన లేని వ్యక్తులకు పెట్రోల్ డీజిల్ బంకులకు పర్మిషన్ ఇవ్వడంతో ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి.

ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రోజున పట్టణంలోని వాసవీ హై స్కూల్ సమీపంలోని వార్డులో జరుగుతున్న ఇంటింటి సర్వే ను కలెక్టర్ పరిశీలించారు. సర్వే ప్రతీ ఇంటిలో నిర్వహించాలని, కుటుంబంలోని ప్రతీ ఒక్కరి సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. ఆ ఇంటిలోని సమాచారాన్ని సేకరించిన అనంతరం స్టిక్కర్ అంటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మల్కాపేట రిజర్వాయర్ పంప్ హౌస్ కంట్రోల్ రూంను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజ్ 9 లో భాగంగా కోనరావుపేట మండలం మల్కాపేట రిజర్వాయర్ పంప్ హౌస్ కంట్రోల్ రూం ను ఈఎన్సీ అనిల్ ఈసీ సుధాకర్ ఈఈ అమరేందర్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మిగిలిపోయిన ప్రాజెక్ట్ పనులను వెంటనే ప్రారంభించి పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు..

వేములవాడ నియోజకవర్గంలో లక్ష ఎకరాల కు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం 90% పూర్తయి 10% అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును 2005లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 1737 కోట్లను కేటాయించి ప్రారంభించారు 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టుల తప్ప గత ప్రభుత్వం కొత్తగా ఏమీ ప్రారంభించి పూర్తి చేయలేదు మలకపేట రిజర్వాయర్ నిర్మాణం 90% పూర్తయింది మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయడానికి 20 కోట్లు వెచ్చించి రైతులకు 30 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం. సిరిసిల్ల నియోజకవర్గం లోని గంభీరావుపేట మండలం నర్మాలోని ఎగువ మానేరు నింపేందుకు సింగసముద్రం వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి గ్రావిటీ ద్వారా మలకపేట రిజర్వాయర్ నుంచి నీటిని తరలిస్తాం కలికోట సూరమ్మ చెరువు ద్వారా 43 వేలా ఎకరాలకు నిరందించేందుకు పనులు ఇప్పటికే ప్రారంభించాం అని తెలిపారు.

మాచారెడ్డి మండల బీజేపీ కార్యవర్గ సమావేశం నిర్వహణ

వార్డు సభ్యుని నుండి జెడ్పి చైర్మన్ వరకు అన్ని స్థానాలు బీజేపీ కైవసం చేసుకోవాలి

ప్రజల మధ్యలో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి

మండలానికి 100 మంది క్రియాశీల సభ్యులుగా చేరాలి

కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని మాచారెడ్డి మండల బీజేపీ కార్యవర్గ సమావేశం మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో వార్డు సభ్యుని నుండి జడ్పీ చైర్మన్ వరకు అన్ని స్థానాలు బీజేపీ కైవసం చేసుకోవాలనీ అన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త ప్రజల మధ్యలో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలనీ అన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముగియనుందని క్రియా శిల సభ్యత్వం కోసం ప్రతి బీజేపీ నాయకుడు 100 సభ్యత్వాలు చేసి క్రియాశీల సభ్యత్వము తీసుకోవాలని అన్నారు. మండలానికి 100 మంది క్రియాశీల సభ్యులుగా చేరాలనీ అన్నారు. కార్యక్రమం అనంతరం మండలానికి సంబంధించి 100 ప్రాథమిక సభ్యత్వాలు పూర్తి చేసిన 24 మందికి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి క్రియాశీల సభ్యత్వం అందజేయటం జరిగింది.

4న తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్(టీజేఏ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్(టీజేఏ)రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధులకు సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు.

టీజేఏ జర్నలిస్ట్ మిత్రులకు తెలియ చేయునది ఏమనగా ఈ నెల 4వ తేదీ సోమవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఉర్దూఘర్ %ఉ% షాదీఖానాలో సోమవారం మధ్యాహ్నం 2గంటలకు తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్(టీజేఏ)రాష్ట్ర కార్యవర్గ సమావేశం టీజేఏ అధ్యక్షులు రమణారావు అధ్యక్షతన, సూర్యాపేట జిల్లా టీజేఏ అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ సమావేశంలో ప్రధాన అంశములు 1). అక్రిడిటేషన్ కార్డుల నియమ నిబంధనల కోసం ప్రభుత్వం అన్ని గుర్తింపు పొందిన జర్నలిస్ట్ సంఘాల అభిప్రాయాలు కోరింది. ఇందులో టీజేఏ కూడా ఉంది కాబట్టి మీరు అందరూ మీ మీ అభిప్రాయాలు సమావేశంలో వెల్లడిం చవచ్చు. మీ అభిప్రాయాలు కూడా రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీకి పంపించడం జరుగుతొంది.

2). జర్నలిస్ట్ సొసైటీలు, ఇండ్ల స్థలాలపై చర్చ ఉంటుంది.

3). జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చా...

4)యూనియన్ సభ్యత్వాలు నమోదు.

5).అర్హులైన జర్నలిస్టులు అందరికి కూడా అక్రిడిటేషన్ కార్డులు వచ్చేలా చేయడం కోసం యూనియన్ చేపట్టే కార్యక్రమాలపై చర్చ.

మిగతా విషయాలు అధ్యక్షుల అనుమతితో ఉంటాయి.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీజేఏ ఫౌండర్, అడ్వయిజరి కమిటీ చైర్మెన్. ఉప్పల లక్ష్మణ్ తో పాటు ఎన్ యు జె(ప్రతినిధులు) హాజరవుతున్నారు.

టీజేఏ ప్రతినిధులు, సభ్యులతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లా ప్రెసిడెంట్, కార్యదర్శి, కోశాధికారి తప్పనిసరి హాజరు కావాలి. జిల్లా కార్యవర్గ సభ్యులకు రావాలని ఇంట్రెస్ట్ ఉన్న సభ్యులు హాజరు కావచ్చు. వచ్చే వారు ముందుగా మీ జిల్లా కమిటీకి పేర్లు ఈ నెల 3న ఆదివారం ఉదయం 11గంటల వరకు అందించాలి. వచ్చే ప్రతి ఒక్కరు సోమవారం ఉదయం 11.30 నిముషాలకు హుజూర్ నగర్ వచ్చేలా ప్లాన్ చేసుకోగలరని వి.రాజేందర్ నాథ్టీజేఏ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

కామారెడ్డి జిల్లా కేంద్రంలో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

జిల్లా ఎస్పీ శ్రీమతి సింధుశర్మ ఐపిఎస్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: జిల్లా ఎస్పీ నెలవారీ సమీక్ష నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ కేసులలో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేసి త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చూడాలి. సైబర్ క్రైమ్ ద్వారా బాదితులు కోల్పోయిన డబ్బు త్వరగా రిఫండ్ అయ్యే విధంగా చూడాలి. పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి. తరచూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పై రౌడీ షీట్లు ఓపెన్ చేసి వారి పట్ల నిఘా ఉంచాలి. ఈ సందర్భం గా ఎస్పీ పెండింగ్ (అండర్ ఇన్వెస్టిగేషన్) లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులను పి టి వారెంట్ ద్వారా కోర్టులో ప్రవేశపెట్టి సైబర్ బాధితులకు భాసట గా నిలవాలని సూచించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్‌లో వుండాలని, గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏవిధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి అనే విషయాలపై తగు సలహాలు మరియు సూచనలు చేశారు. ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టిసారించి, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను ఆక్సిడెంట్ స్పాట్ ఏరియాలు గా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు. తరచూ వెహికిల్ చెకింగ్ నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించాలి. ముఖ్యంగా ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పు పై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని, వాహనదారులతో మర్యాదగా మాట్లాడుతూ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నేర నియంత్రణతో పాటు, జరిగిన నేరాలను చేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, స్వచ్ఛంధంగా వారి గ్రామలలో, ప్రధాన కూడళ్లలో, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్, మోసాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా పోలీసు కార్యాలయములో రెండు వారాల స్టేషన్ రైటర్ శిక్షణ పూర్తి చేసుకున్న 18 మంది మహిళా అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగినది.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదన ఎస్పి అడ్మిన్ కే నరసింహారెడ్డి,డిఎస్‌పిలు నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ జార్జ్ , డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ మురళి , జిల్లాలోని సిఐలు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సందీప్ కుమార్ ఝు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సమగ్ర ఇంటింటి సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు వేములవాడ రూరల్ మండలంలోని అచ్చన్న పెల్లి గ్రామంలో ఎస్సీ వాడ లో డోర్ టు డోర్ అడిగి తెలుసుకున్నారు సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ రాజకీయ అంశాలపై కుల సర్వే నిర్వహణకై అధికారులు చేస్తున్న తీరును పరిశీలించారు గ్రామానికి సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర సర్వేలో ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. కుటుంబ సర్వేలో సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ రాజకీయ అంశాలను సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే కోసం ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లు బ్లాక్ ల వారీగా ఇండ్ల వివరాలను సిద్ధం

చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటికిఎన్యుమరేటర్లు వెళ్లి నిర్ణీత ప్రొఫార్మాలో సర్వే వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే పూర్తయిన ఇంటికి స్టిక్కర్లను అతికించాలన్నారు సర్వే నిర్వహణలో సమయపాలన ఖచ్చితత్వం పాటించాలని కోరారు ఇక్కడ అధికారులు అంగన్వాడి టీచర్ సులోచన కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవు

జిల్లా ఎస్పి శ్రీమతి సింధు శర్మ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడినందుకుగాను ఇప్పటికే 42 కేసులలో 309 మందిపై కేసులు నమోదు చేశారు. గత మూడు రోజులలో 7,79,740 /- రూపాయాల నగదు,146 మొబైల్స్ స్వాధీనపరుచుకున్నారు. పేకాట స్థావరాలపై ఇంకా దాడులు జరుగుతూనే ఉన్నాయి అని జిల్లా ఎస్పి శ్రీమతి సింధు శర్మ ఐపిఎస్ వెల్లడించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిదిలో పేకాట ఆడినందుకుగాను పలువురు పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో, ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో , బహిరంగ ప్రదేశంలో పేకాట, జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే కామారెడ్డి టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712686109, 8712686133 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు, 100 నం. డయల్ లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్యాక్స్ చైర్మన్ కెడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి బొల్లారం హన్మాజీపేట గ్రామాల్లో సొసైటీ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్యాక్స్ చైర్మన్ కెడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లక్ష్మీ కాంతారావు ప్యాక్స్ డైరెక్టర్లు సంజీవ రెడ్డి సురేందర్ రెడ్డి సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం మాజీ సర్పంచులు సీఈవో లక్ష్మణ్ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులురైతులు తదితరులు పాల్గొన్నారు.

ఏ ఐ టి యు సి 105వ ఆవిర్భావ వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ముందు జెండాను ఆవిష్కరించిన ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు వి.ఎల్.నరసింహారెడ్డి. న్యాయవాది ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 తేదీన ముంబై మహానగరంలో ఏఐటీయూసీ స్థాపించబడిందని అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ దేశ స్వతంత్రం కోసం మరియు కార్మిక పోరాటంలో కార్మిక వర్గాన్ని ఏకం చేసి కదిలించిందని వందేళ్లుగా సుదీర్ఘంగా కార్మికుల పక్షాన ఏఐటీయూసీ చేపట్టిన పోరాటాలు ఉద్యమాలలో అనేక హక్కులను స్థాపించబడిందని కార్మిక స్వాతంత్రం కోసం పోరాటాలు సాగిన చరిత్ర ఏఐటీయూసీ కి మాత్రమే ఉందని ఎన్నో పోరాటాలు ఫలితంగా కార్మిక చట్టాలు సాధించుకుని కానీ ఈ బిజెపి ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు కోడ్ లుగా చేసి కార్మిక హక్కులను హరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ వి ఎల్ నరసింహారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.బాలరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్, దశరథ్, మున్సిపల్ జిల్లా అధ్యక్షులు ఎం,లక్ష్మణ్, మెడికల్ ఎంప్లెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎండి రఫిక్, ఆర్టీసీ నాయకులు సుధీర్, మున్సిపల్ నాయకులు రాజిరెడ్డి, ఆర్.లక్ష్మణ్, వై. రాజు, జి.నరేష్, జి.రాజు, సురేష్, శేఖర్, నరేందర్, రాజేష్, దేవయ్య, ఈశ్వర్ పాల్గొన్నారు.

హింస లేని సమాజం కోసం ఉద్యమిద్దాం

ఐద్వా వన్ టౌన్ కమిటీ పిలుపు

ఖమ్మం, నీలగిరి వార్త నవంబర్ 1:
స్థానిక ముస్తఫానగర్ (ప్రాంతంలోని 18.వ డివిజన్ లోని మధ్య తరగతి మహిళలతో చిన్నారులు, మహిళలపై జరుగు – –తున్న అత్యాచారాలు, హత్యలకు నిరసనగా దీపావళి పండుగను పురస్కరించుకొని చిన్నారులను–కాపాడుకుందాం – చిరుదివ్వెలను వెలిగించుదాం అనే నినాదంతో ప్రస్తుతం సమాజంలో మహిళల పట్ల ఉన్న అసమానతలను రూపుమాపుదాం అని హింస లేని సమాజం కోసం ఉద్యమిద్దాం అని ఐద్వా రాష్ట్ర నాయకురాలు మెహరున్నిసా బేగం పిలుపు నిచ్చారు. ఆమె మాట్లాడుతూ ఈ పది సం||రాలో కేంద్ర ప్రభుత్వం మహిళల పట్లు చూడే చిన్నచూరీ, పక్షపాత దోరణాని త్రిప్పికొడుతూ ప్రతి ఒక్క మహిళ ఆనాటి సత్యభామలా వ్యవహరించాలని అన్నారు. తదుపరి ఐద్వా వన్ టౌన్ కార్యదర్శి బాగం అజిత మాట్లాడుతూ హత్యలు, అత్యాచారాలు చేస్తే దోషులకు పొంటు అండగా నిలబడటం, చట్టాలను నిర్వీర్యం చేయడం. వలన హింసను అరికట్ట లేక పోతున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో ఏటారి ఉదయశ్రీ, విజయ్, రజిత, లత, లక్ష్మి, పుల్లమ్మ తదితరులు పాల్గన్నారు.

సాయిబాబా జీవితం ఉన్నతమైన శిఖరం

సమాజానికి ఆదర్శవంతమైనది

తెలంగాణ ఉద్యమకారుల సంఘం నివాళులు

సాయిబాబా సంతాప సభలో పలువురు వక్తలు

ఖమ్మం(వైరా), నీలగిరి వార్త, నవంబర్1:
పాలకవర్గాలు అణచివేస్తున్న మానవ హక్కుల పరిరక్షణలో ఆదివాసీల పక్షాన అవిశ్రాంత పోరాటం చేసిన హక్కుల ఉద్యమ నేత ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా ఈ సమాజంలో ఒక ఉన్నతమైన శిఖరమని సమాజానికి ఆయన జీవితం ఎంతో ఆదర్శవంతమని తెలంగాణ ఉద్యమకారుల సంఘం అభిప్రాయపడింది. శుక్రవారం ఆ కమిటీ ఆధ్వర్యంలో వైరాలో సాయిబాబా ఫ్లెక్సీతో ప్రదర్శన నిర్వహించి మున్సిపాలిటీ స్టేడియంలో సంతాప సభ నిర్వహించారు. ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు ఎస్ కె పాషా, ప్రధాన కార్యదర్శి గౌరవరపు డేవిడ్ రాజు, ఉపాధ్యక్షులు సంగమేశ్వర ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు యలదండి బాబు, షేక్ లాల్ మియాలు మాట్లాడుతూ స్వేచ్ఛ కోసం హక్కుల ఆయుధం ధరించిన ఒక జాబిల్లి నేలంతా వెన్నెలపరిచిందన్నారు. తొంబై శాతం వికలాంగుడైన సాయిబాబాను పది సంవత్సరాలపాటు అండా జైల్లో నిర్బంధించి ఎలాంటి నేరం ఆరోపణ కానప్పటికీ రాజ్య హింసకు గురిచేసి చిత్రహింసలు పెట్టిందన్నారు. జైలు శిక్ష అనుభవించిన తర్వాత ఆయన నిర్దోషి అని సుప్రీంకోర్టు ప్రకటించడం రాజ్య హింసకు అద్దం పడుతుందన్నారు. అప్పటికే జైలులో ఆయన ఆరోగ్యం పూర్తి స్థాయిలో క్షీణించిందన్నారు. జైలు నుండి విడుదలైన తర్వాత ఆయన మృతి చెందడం సమాజానికి తీరని లోటన్నారు. రాజ్య హింస పట్ల ఆయన చూపిన తెగువ, ఆదివాసీల హక్కులపై ఆయన పోరాట దీక్ష ఎంతో దృఢమైనదని, ఆయన జీవితం ఈ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ప్రొఫెసర్ సాయిబాబాపై సుప్రీం ఇచ్చిన తీర్పు న్యాయదేవత కళ్ళకు కట్టిన గంతలు తీసేందుకు దారి తీసిందన్నారు. అంతటి మహోన్నతమైన ఉద్యమ నేతను భారతదేశం కోల్పోవడం ఎంతో దురదృష్టకర మన్నారు. ఎలాంటి నేరం చేయకుండానే ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించి పదేళ్ల పాటు అతి నికృష్టమైన జైలు జీవితానికి గురి చేయించిందన్నారు. చేయని నేరానికి మోపిన శిక్షకు ఎవరు బాధ్యులని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నల్లగట్ల బాబు, మిట్టపల్లి రాఘవరావు, కన్నెగంటి నాగేశ్వరరావు, బెర్రీ, షేక్ అతావుల్ల, వై వి, బోస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బంధుమిత్రుల మధ్యలో దీపావళి సంబరాలు

టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా దంపతులు.

నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్1:
దీపావళి పండుగను పురస్కరించుకొని తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ప్రస్తుత టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా వారి ధర్మపత్ని ఉప్పల సప్న నాగోల్ లోని వారి నివాసంలో బంధుమిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఐ వి ఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల సప్న గుప్తా మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి, చీకటి పై వెలుగు సాధించిన విజయానికి , నరకాసురుని వదను పురస్కరించుకొని ఆనాడు ప్రజలు వేడుకలు జరుపుకున్నారని అది ఆనవాయితీగా దీపావళి వస్తుందని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ రేవంత్ రెడ్డి విజను ఉన్న నాయకుడని ఆయన ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని వైయస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత అంతటి కరిష్మా ఉన్న నాయకుడని ఉప్పల శ్రీనివాస్ గుప్తా తెలియజేయడం జరిగింది.

ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలి

దేవదాయశాఖ రంగంలోకి దిగాలి

ఇల్లందులోని శివాలయం అభివృద్ధి కోసం భక్తుల విన్నపం

ఇల్లందు/ కొత్తగూడెం భద్రాద్రి జిల్లా, నవంబర్ 1
స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని ఇల్లందులోని శివాలయం అభివృద్ధికి చొరవ తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. దీనికి సంబంధించి దేవదాయ శాఖకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నారు. దుస్థితి నానాటికీ తీసికట్టుగా ఇప్పుడు భక్తుల మధ్యలో ఇది ప్రకంపనలు ఈ ఆలయానికి పాలకవర్గానికి చైర్మన్గా ఉన్న పట్టాభి ఆలయ అభివృద్ధిపై నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు ఈ పరిణామాల నేపథ్యంలోనే దేవదాయ శాఖ దృక్యం చేసుకొని లోతుగా దర్యాప్తు జరపాలని, పాలకవర్గాన్ని సమూలంగా మార్చి ఇల్లందులోని శివాలయం అభివృద్ధికి దోహదపడాలని పలువురు వాస్తవానికి మాదారం స్టిల్ ప్లాంట్కు ఇచ్చిన దానిలో దేవుని మాన్యం 100ఎకరాలకు గాను నష్ట పరిహారం ఎక్కడ ? అనేది సందేహాస్పదంగా మారింది.ఆ డబ్బులు దేవదాయ శాఖ కు వెళ్లిందా లేదా పర్స శాఖకు వెళ్లిందా అనే సందేహాలు ఉన్నాయని అభిప్రాయం సర్వత్రా నెలకొన్నది. 630ఎకరాల దేవుని మాన్యం ద్వారా ప్రతి సంవత్సరం వస్తున్న ఎకరానికి 1000రూపాయల కౌలు దేవదాయ శాఖ అకౌంట్లో వెళ్లిందా లేకపోతే అదికూడా సొంత అకౌంట్ లోకి పోయిందా అంటున్నారు. లేక అమ్మ వారి దేవాలయ ప్రాంగణంలో జాతర నిర్వహణ ద్వారా ప్రతి ఏటా వచ్చే 1కోటి 36లక్షలు ఎక్కడ?ఎక్కడ చూసిన ఒక అవకతవకలు మరియు వారి లీలలు ఎన్ని రాసిన అంటూ ఉండదు అనడం సందర్భోచితం.

గిరిజన చట్టాలకు ఎగనామం

ఒకటా రెండా ఎన్ని గిరిజన చట్టాలు ఉన్నా వారికి చుట్టాలే అంటున్నారు. మొత్తం సమాజాన్ని,చట్టాలను తప్పు దోవ పట్టిస్తూ అవినీతితో రాజ్యమేలుతు కోట్లకు పడగెత్తారు అంటున్నారు.కోటమైసమ్మ అమ్మ వారి దేవాలయాన్ని అభివృద్ధి కాకుండా అడ్డు కట్ట వేశారు. అభివృద్ధి ఎందుకు చెయ్యడం లేదని సందేహం రావచ్చు. అమ్మ వారి ఆలయం బాగా అభివృద్ధి అయితే మొత్తం లావా దేవీలు పూర్తి ప్రభుత్వ అధీనంలోనికి వెళ్ళిపోతాయానే భయం ఉంది అనే ప్రచారం నెలకొంది. ఆలయ చైర్మన్ పదవి పర్స వారి నుంచి విముక్తి చేసి భక్తులకు ఆలయానికి న్యాయం చేయాలని డిమాండ్ బాగా ఉంది. రాజ్యాంగ పరంగా ప్రతి ప్రభుత్వం మార్పు చెందినప్పుడు చైర్మన్ను మారుస్తారు .కాబట్టి,పట్టాభి వారు అనుకున్నది సాగదు కాబట్టి,అమ్మ వారి దేవాలయ పరిధిలో ఉన్న భూమి 548 సర్వే నెంబర్ పై ప్రభుత్వం పూర్తి ప్రక్షాళన చేస్తుంది కాబట్టి యదా రాజా తదా ప్రజా అన్నట్టుగా పరిస్థితులు ఉన్నాయి. వారి పూర్తి అవినీతి భాగోతం బట్టబయలు అవుతుంది అనే సందేహాలు లేకపోలేదు.కాబట్టి ట్రస్ట్ పై పూర్తి నివేదిక ఇవ్వాల్సి వస్తుంది. కాబట్టి,ట్రస్ట్ ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం వివరాలు తెలియజేయాల్సిన అవసరం ఉంటుంది. కాబట్టి, ట్రస్ట్ అధీనంలో అక్రమంగా పెట్టుకున్న భూములను ప్రభుత్వపరం చెయ్యాల్సి ఉంటుంది. ఫలితంగా గిరిజన చట్టం 1/70యాక్ట్ అమలు ఉన్న ప్రాంతంలో ఉన్నత వర్గానికి చెందిన పర్స వారి లూటి నడవదు. ఈ పరిణామాల నేపథ్యంలో అమ్మ వారి గుడి వెనకాల సంపాదన చేసుకున్న గుట్ట భాగోతం బయటకు వస్తుంది.ఇన్నాళ్లుగా ప్రభుత్వాన్ని అక్కడో పట్టించినందుకు, చట్టాన్ని తప్పు దారి పట్టించినందుకు అవసరం అయితే శిక్షలు అనుభవించాల్సిన పరిస్థితి వస్తుంది. కాబట్టి ఇలాంటి ఒకటా రెండా చెప్పుకుంటూ పోతే చేంతాడంతా, విప్పు కుంటూ పోతే విప్పలేని కఠిన చిక్కుముల్లంతా ఎన్నో కారణాలు ఉన్నాయి. అందుకే సదరు నేత చైర్మన్గా ఉన్నటువంటి ఏ దేవాలయం అభివృద్ధికి నోచుకోలేదు అనే అపార్టు ఉంది.

అస్సలు అన్ని అవకతవకలకు పాల్పడి కూడ చట్టం నుండి ఎలా తప్పించుకున్నారు

ఇలాంటి ఎన్ని అక్రమాలు, అన్యాయాలు చేస్తున్నా , వారికి జోలికి ఎవరు ఎందుకు వెళ్లడం లేదు. వారి అన్యాయాలు బయటకు ఎందుకు రావడం లేదంటే మొదట ఆయన చేసే పని ఏ పార్టీ అధికారంలో ఉంటె వారికి అనుకూలంగా ఉంటారు. ఏ పార్టీ ఎమ్మెల్యే ఆ నియోజకవర్గంలో ఉంటె ఆ ఎమ్మెల్యే తో సాన్నిహిత్యం కొనసాగిస్తారు. ఏ వానకు ఆ గొడుగు అన్నట్టు ఏ పార్టీ అధికారంలోనికి వస్తే వారి చెంతకు చేరిపోతారు. ఇక అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న వ్యక్తి, శక్తి పై ఎవరు మాత్రం ఎదురు నిలబడగలరు. ఏండోమెంట్ అధికారులు ఉన్నా కానీ నామ మాత్రమె .ఎందుకంటే వారు చెంతనుండగా మనకెలా చింత అన్నట్టు వారికి వారు చెప్పినట్టు లెక్క పత్రాలు చూపిస్తే కొంత గొప్ప .వారి పై కూడ రామయ్య వారు కనికరం చూపించి కొంత ఆర్థిక పరంగా మరియు వారి ఉద్యోగ విషయాల్లో ప్రమోషన్స్ లాంటివి అప్పనంగా దొరుకుతాయాని గుసగుసలు వినిపిస్తున్నాయి.

స్థానిక ప్రజల మనోగతం

ఇక స్థానిక ప్రజల ఎలా భరిస్తున్నారు అంటే స్థానిక గ్రామ పంచాయతీనే తన అధీనంలో పెట్టుకుని తన రాజ్యాన్ని విస్తరస్తున్న పరిస్థితి ఉంది..స్థానికదాదాపు మూడు నాలుగు గ్రామ పంచాయతీలు అన్ని గిరిజన పంచాయతీలే వారి అమాయకత్వంమె దొర వారికి ఆయుధం .గ్రామాల్లో కొంతమందిని తన అనుచరులుగా పెట్టుకొని , వారికి కొన్ని తాయిలాలు ఇస్తూ అలా తనకు వ్యతిరేకంగా ఎవరైనా ఇబ్బంది కలిగే సృష్టించే ప్రయత్నం చేస్తే అయనకు ఉన్నా అనుచరులను ప్రయోగం చేస్తాడు. ఆయన లేకపోతే దేవాలయం లేదు దేవుడు లేడు అన్నట్టు వారితో ప్రకటనలు ఇప్పించడం మరొక వింత.

సీఎం చొరవ చూపాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆలయాల అభివృద్ధికి దృష్టి పెట్టాలని డిమాండ్ ప్రజల నుంచి వస్తున్నది. తక్షణమే ఇల్లందుపరలోనే ఉన్న దేవాలయాల అన్నిటిపై ఫొటోస్ పెట్టి తక్షణ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ఆలయాల ప్రక్షాళనకు తెరలేపి విచారణ జరిపి అభివృద్ధికి సహకరించాలని, విచారణకు ముఖ్యమంత్రి ఆదేశించి భక్తుల మనోభావాలకు విలువ ఇవ్వాలని కోరుతున్నారు.

3న వేలాది మందితో ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన వన సమారాధన

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్1:
ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజల వద్దకు చేర్చేందుకు నిత్యం పని ఒత్తిడితో ఉండే ఉద్యోగులలో మానసిక ఒత్తిడిని తగ్గించి, ఉత్సాహాన్ని మరియు ఐక్యతను పెంచేందుకు ఈనెల 3న తెలంగాణ ఉద్యోగుల,గెజిటెడ్ ఆఫీసర్స్,ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ మొత్తం 20వేల మంది ఉద్యోగ కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనంతో పాటు వనసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు టీజీఓ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి మామిడి తోటలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కార్యక్రమ వివరాలు వెల్లడించారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని చెరుకూరి వారి మామిడి తోటలో ఉపాధ్యాయ సంఘం ఎస్టీ ఎఫ్ రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు, నాగిరెడ్డి, టీజీఓ జిల్లా అధ్య క్షులు కాస్తాల సత్యనారాయణ, కార్యదర్శి వేలాద్రి, టి ఎన్ జి ఓస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, కొణిదెన శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్, ఇతర జెఏసి, భాగస్వామ్య ఉద్యోగుల సంఘ నాయకులతో కలిసి ఏలూరి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సైతం హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. 206 సంఘాలతో జేఏసీ ఏవిధంగా ఏర్పడిందో, అదేవిధంగా పూర్వ వైభవం తేవడానికి ఈ ప్రయత్నం అన్నారు. ఉద్యోగులలో మానసిక ఉల్లాసాన్ని పెంచేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఉద్యోగుల ఐక్యతను చాటిచెప్పే లక్ష్య%శీ%తో కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు. దీనికి జిల్లాకు చెందిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లతోపాటుగా జిల్లాకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మెన్లు, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ మేయర్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ ను ప్రత్యేక ఆహ్వానీతులుగా ఆహ్వానించామని వివరించారు. అలాగే ఎంపిక చేసిన కొందరికి సన్మాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్ ఉద్యోగుల 53 డిమాండ్లను ప్రభుత్వం ముందుంచి, పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ బాబురత్నాకర్, వై వెంకటేశ్వరరావు, ఎస్ విజయ్, పి నాగేశ్వరరావు, కె కృష్ణారావు, వెంకటపతి రాజు ఎం రాజేష్, కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు వెంకన్న, చందాకాని రమణ యాదవ్ , ఆంజనేయులు, శ్రీధర్ సింగ్, జి ఉషారాణి, ఎస్ లలిత కుమారి, బుసా చంద్రశేఖర్, గంగవరపు బాలకృష్ణ, ఎర్రా రమేష్, పెద్ద పుల్లయ్య, కొప్పుల దిలీప్, రుక్మారావు, ఏలూరి కొనార్, తాళ్లూరి శ్రీకాంత్, సగ్గుర్తి ప్రకాష్, జంగం లక్ష్మణరావు, పెద్దినేని రాధాకృష్ణ, మట్టా శ్రీను,కోడి లింగయ్య, మధుసూదనరావు, రవిచంద్ర, బిక్కునాయక్, వెంకటేశ్వర్లు, వేణు, ఎస్ లలిత కుమారి, సుమమాలిని, ప్రమీల, వేణు, లలిత కుమారి, ఎస్ భవాని, పద్మ, అంజమ్మ, మన్మధరావు, ముఖీద్, తదితరులు పాల్గొన్నారు.

తప్పిదాలకు తావులేకుండా పక్కాగా ఇంటింటి సర్వే

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్1:
రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ఈ నెల 6 వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాగా నిర్వహించేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి నియోజకవర్గ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా నివాస ప్రాంతాలలో ఇళ్ల జాబితాల రూపకల్పన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సర్వేకు కావాల్సిన ఎన్యుమరేటర్ల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్వేకు సంబంధించి బ్యాగులు, స్టేషనరీ సామాగ్రి సేకరణ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా పక్కా పరిశీలనతో హౌస్ లిస్టింగ్ చేయాలని, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా మున్సిపల్ పట్టణాల పరిధిలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. సర్వే కోసం ఎన్యుమరేషన్ బ్లాక్ లోని ప్రతి ఇంటికి క్రమానుగత సంఖ్యను కేటాయించాలని, ఇళ్ల జాబితా పక్కాగా రూపొందితే సర్వే సమగ్రంగా చేపట్టబడుతుందని అన్నారు. నిర్దేశిత సర్వే ప్రణాళికను అనుసరిస్తూ మూడు రోజుల్లోపు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా హౌస్ లిస్టింగ్ చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటిస్తూ జిల్లాలో సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటింటి సమగ్ర సర్వే ప్రక్రియపై ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రక్రియలో తప్పిదాలు జరగకుండా పర్యవేక్షణ అధికారులు అన్ని స్థాయిల్లో సూపర్ చెక్ చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, డిప్యూటీ జెడ్పి సిఇఓ నాగలక్ష్మి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, జిల్లా వైద్య శాఖ అధికారి సోమశేఖరశర్మ, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సంక్షేమానికి చర్యలు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

డ్రైవర్లకు 5 లక్షల భీమా కల్పనకు కృషి

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్1:
ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం తరపున అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, పాత డిఆర్డీఏ కార్యాలయ సందర్శన సందర్భంగా కార్యాలయ ఆవరణలో ఉన్న ఆటో డ్రైవర్ల వద్ద ఆగి, వారితో ఆర్థిక స్థితిగతులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్లతో వారు ఎక్కడి నుండి ఎక్కడికి ఆటో నడిపేది, స్వంత లేదా కిరాయి ఆటో, రోజువారి సంపాదన, పిల్లలు ఏం చదువుతున్నది, ఎక్కడ చదువుతున్నది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుర్తించిన ఆటో అడ్డాల వద్ద అవకాశం ఉన్న చోట కార్పోరేషన్ ద్వారా టాయిలెట్ల నిర్మాణం చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని కలెక్టర్ అన్నారు. నగరంలోని ఆటో డ్రైవర్లకు 5 లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని, డ్రైవర్ మరణించినా, ప్రమాదం బారిన పడిన, వైకల్యం వచ్చిన ఈ భీమా ఉపయోగపడుతుందని, దీని కోసం డ్రైవర్లు ప్రతి సంవత్సరం 500 రూపాయల వరకు చెల్లించాలని, దీనితో ప్రతి ఆటో డ్రైవర్ కు భీమా సౌకర్యం ఉండే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం తరపున ఎటువంటి సంక్షేమ పథకాలు వర్తిస్తాయి, వాటిని ఎలా పొందాలి, ఆరోగ్య సమస్యలు వస్తే ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్, సీఎం సహాయ నిధి మొదలగు పథకాలను ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై అధికారులు అవగాహన కల్పిస్తారని కలెక్టర్ అన్నారు. ఒక కాలు లేని దారేడు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొల్లు శ్రీనివాస రెడ్డిని కృత్రిమ కాలు గురించి అడిగారు. బరువు ఎక్కువగా ఉండడంతో కృత్రిమ కాలు అమర్చుకోలేదని తెలుపగా, కలెక్టర్ వివరాలు తెలుసుకొని, తేలికైన కృత్రిమ కాలు అమర్చుకోవాలన్నారు. ఆటో గేర్లు, నడిపే విధానం గురించి కలెక్టర్ ఆటోలో కూర్చొని పరిశీలించారు. ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని, ఒకసారి ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించాలని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కలెక్టర్ కోరారు. జిల్లా మంత్రితో సమన్వయం చేసుకుంటూ రాబోయే రోజులలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అధికారులు, తదితరులు ఉన్నారు.

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 1:
ఏ ఎస్ ఐ నుండి పదోన్నతి పొంది ఖమ్మం 2వ టౌన్ ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన వడ్డెబోయిన రామారావు శుక్రవారం ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్తును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ రామారావును అభినందించారు.